TIMES OF VARTHA (07-06-24)ff_times of varha main (13-2).qxd 6/7/2024 6:29 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 07 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 324 | పేజీలు 07 | వెల : 6/-


# తొలి ప్రాధాన్యంలో తేలని ఫలితం

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితంపై వీడని ఉత్కంఠ
- మ్యాజిక్ ఫిగర్ 1,55,095 ఓట్లు ఎవరికీ రాని వైనం
- మొదటి ప్రాధాన్యత ఓట్లతో తేలని ఫలితం..!
- లెక్కింపు సరిగా లేదని బీఆర్ఎస్ అభ్యంతరం
- విధులకు ఆటంకం కలిగించారని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిపై కేసు నమోదు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితంపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. నల్లగొండలోని కౌంటింగ్ కేంద్రం అనిశెట్టి దుప్పలపల్లి గోదాములో రెండో రోజు గురువారం రాత్రి వరకు లెక్కింపు కొనసాగుతుంది. పోలై చెల్లిన ఓట్లలో 50 శాతానికి ఒక ఓటు అధికంగా సాధించిన అభ్యర్థిని విన్నర్‌గా ప్రకటిస్తారు. కానీ గురువారం రాత్రి వరకు మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఆ మొత్తాన్ని ఏ అభ్యర్థి సాధించలేదు. ఈ నేపథ్యంలో రెండో ప్రాధాన్యత ఓటును పరిగణలోకి తీసుకొని లెక్కింపు ప్రారంభించారు. కాగా, 4 రౌండ్లు లెక్కింపు పూర్తి కాగా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆధిక్యతతో ఉన్నారు. రెండో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఉండగా, నాలుగో స్థానంలో స్వతంత్ర అభ్యర్థి అశోక్ కుమార్ ఉన్నారు. ప్రతి రౌండ్‌లో 96 వేల ఓట్లను లెక్కించారు.

### తొలి ప్రాధాన్యత ఓట్లతో తేలని విజేత..

నాలుగో రౌండ్ పూర్తయ్యాక వెలువడిన ఫలితాలను బట్టి చూస్తే మొదటి ప్రాధాన్యత ఓట్లతో విజేత తేలకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అనివార్యమైంది. కాగా, మొదటి ప్రాధాన్యత ఓట్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు పోటాపోటీగా తలపడ్డాయి. మొదటి ప్రాధాన్యతలో ఏ ఒక్కరికీ గెలుపు కోటాకు సరిపడా ఓట్లు రాలేదు. దాదాపు 1,55,095 లక్షలు మొదటి ప్రాధాన్యత ఓట్లు సాధిస్తేనే విజేతలుగా నిలిచే అవకాశం ఉన్నా ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ రాలేదు. కాగా, గత ఎన్నికల తరహాలోనే ఈ ఎలక్షన్స్ ఫలితం తేలడానికి నాలుగు రోజులు పట్టొచ్చని కౌంటింగ్ అధికారులు చర్చించుకుంటున్నారు.

### రెండో ఓటుకు పోతే లాభనష్టాలపై బేరీజు..

రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించక తప్పలేదు. ఈ నేపథ్యంలో పార్టీలు, అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. రెండో ప్రాధాన్యత ఓట్లలోనూ తమకే ఎక్కువగా లభిస్తాయని కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విశ్వాసంతో ఉండగా.. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి సైతం అంతే నమ్మకంతో ఉన్నారు. బీఆర్ఎస్, బీజేపీ, ఇతరులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన వారు రెండో ప్రాధాన్యత తనకే వేసిఉంటారని కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భావిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీకి తొలి ప్రాధాన్యత ఓటు వేసినవారిలో ఎక్కువ మంది రెండో ప్రాధాన్యత ఓటు బీఆర్ఎస్‌కే వేశారని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

మిగతా 7లో..

# చంద్రబాబుకు రేవంత్ శుభాకాంక్షలు

విభజన సమస్యలు పరిష్కరించుకుందామని సూచన



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభినందించారు. ఏపీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకుందామనీ, అందుకు సహకరించాలని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మధ్యాహ్నం మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గ ఫలితాలపై సమీక్ష జరిగింది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎంపీ బలరాంనాయక్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, విప్ రాంచంద్రనాయక్, నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అదే సమావేశం నుంచి రేవంత్ రెడ్డి చంద్రబాబుకు ఫోన్ చేసి మాట్లాడారు.

# మొఖం లేకనే మోడీ పేరు, దేవుని పేరుతో ఓట్లు అడుక్కున్నాడు

ఐకెపి ఆర్పీలతో అరవింద్ డబ్బుల పంచిన ఆధారాలు ఉన్నాయి

అరవింద్ ను సవాల్ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

3లో..



# అసలేం జరుగుతుంది..?

- గులాబీ పార్టీ లో అంతర్మాధనం
- ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రాఫ్ పడిపోయింది
- ఎంపీ ఎలక్షన్లపై కేసీఆర్ రహస్య సర్వేలు



7లో..

# డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలను ఖండిస్తున్నాం



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం

విలేకరుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్


2లో..

# స్టాక్ మార్కెట్‌లో అతిపెద్ద కుంభకోణం

మోడీ, షాలే కారణం

బూటకపు ఎగ్జిట్ పోల్స్‌తోనూ ప్రభావం

జేపీసీ విచారణకు రాహుల్ గాంధీ డిమాండ్




**న్యూఢిల్లీ:** బీజేపీ నేతల వల్లే స్టాక్ మార్కెట్లలో అతిపెద్ద పతనం చోటు చేసుకుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. జూన్3న మార్కెట్ల క్షీణత వెనుక నరేంద్ర మోడీ, అమిత్‌షా, నిర్మలా సీతారామన్ ఉన్నారని విమర్శించారు. స్టాక్ మార్కెట్‌లోనే అతి పెద్ద మోసం గుట్టు విప్పాలంటే జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్టాక్ మార్కెట్ చరిత్రలోనే ఇటీవలి పతనం అతిపెద్ద కుంభకోణమని అభివర్ణించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలు షేర్లలో పెట్టుబడులు పెట్టాలంటూ స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా సూచనలిచ్చారని, ఫలితంగా రిటైల్ ఇన్వెస్టర్లు లక్షల కోట్ల రూపాయలను పోగొట్టుకున్నారని అన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)తో దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. బూటకపు ఎగ్జిట్ పోల్స్ తర్వాత స్టాక్ మార్కెట్లు ఎగిశాయని, జూన్ 4న ఫలితాల తర్వాత కుప్పకూలాయన్నారు. దీంతో లక్షల కోట్ల రూపాయల సామాన్యుల సొమ్ము పెద్దలకు చేరిందని ఆయన ఆరోపించారు. "ఎన్నికల సందర్భంగా ప్రధాని, కేంద్ర హోం మంత్రి, ఆర్థిక మంత్రి స్టాక్ మార్కెట్‌పై వ్యాఖ్యలు చేయడాన్ని మేం తొలిసారిగా గమనించాం. స్టాక్ మార్కెట్ అత్యంత వేగంగా పెరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. హోం మంత్రి మాట్లాడుతూ జూన్ 4న స్టాక్ మార్కెట్ ఎగిసిపడుతుందని, ఈలోగా మీరందరూ అందులో ఇన్వెస్ట్ చేయాలని కోరారు. ఆర్థిక మంత్రి కూడా ఇలాగే వ్యాఖ్యలు చేశారు. జూన్ 4లోగా షేర్లు కొనాలని అమిత్ షా అంటే, జూన్ 4న స్టాక్ మార్కెట్లు రికార్డులు బద్దలు కొడతాయని మోడీ వ్యాఖ్యానించారు. అసలు ప్రధాని, హోం మంత్రి ఇన్వెస్టర్లకు ఎందుకు ఇలా పెట్టుబడులు పెట్టాలని సూచనలు చేశారు." అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
07-06-2023


## అకృత్యాలు బయట పెడితే లేపేస్తామంటున్నారు

**రెండు బైకులపై నలుగురు వ్యక్తులు ముసుగు ధరించి వచ్చి బెదిరించారు**

**డాక్టర్ చంద్రశేఖర్, ప్రసన్నలతో ప్రాణహాని ఉంది..**

**ప్రముఖ పత్రిక ప్రతినిధి నరసింహ చారి**

**ఇద్దరు డాక్టర్లపై చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని డిమాండ్**

**డాక్టర్లపై జర్నలిస్ట్ సంఘాల ఫిర్యాదు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

అయ్యప్ప స్కానింగ్ సెంటర్ యజమానులు డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ ప్రసన్నపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేసాయి.టీయూడబ్ల్యూజే ఐజేయు, టీయూడబ్ల్యూజే(143),జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ తెలంగాణ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నేతలు నర్సింహా చారితో వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖాళీల్వాడిలో గల స్కానింగ్ కేంద్రాల్లో మహిళల నగ్న చిత్రాలు,వీడియో చిత్రీకరణ సంఘటనలపై ప్రముఖ దినపత్రిక నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ నర్సింహా చారి వరుస కథనాలు రాసారని, వార్తలు రాయొద్దని మధ్యవర్తుల ద్వారా డాక్టర్లు చంద్రశేఖర్,ప్రసన్న ఒత్తిడి చేసినా వినకపోవడంతో చంపేస్తామని బెదిరింపులకు దిగారని నర్సింహా చారి గురువారం నుజమాబాద్ వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేశారు. అయ్యప్ప స్కానింగ్ సెంటర్ పై అశ్లీల చిత్రాల వార్తలు ఆపకుంటే చంపేస్తామని దుబ్బా లోని తమ ఆఫీస్ కు వచ్చిన ఆగంతకులు బెదిరించారని ఎస్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేశారు. ఈ నెల మూడో తేదీన రెండు బైక్ లపై నలుగురు వ్యక్తులు ముసుగులు ధరించి వచ్చి కంటేశ్వర్ లో తనను బెదిరించారని జర్నలిస్టు నర్సింహా చారి ఫిర్యాదులో పేర్కొన్నారు. అయ్యప్ప స్కానింగ్ కేంద్రంలో మహిళ రోగుల నగ్న వీడియోలు చిత్రీకరణ మీద పరిశోధన కథనాలు రాయడంతో సంస్థ యజమానులు తనపై కక్ష తీర్చుకొనేందుకు కుట్ర చేస్తున్నారని నర్సింహా చారి ఆరోపించారు.స్కానింగ్ సెంటర్ అకృత్యాల పై తాను రాసిన కథనాల ఆధారంగా అక్కడ పనిచేస్తున్న ప్రశాంత్ ను పోలీసులు అరెస్టు చేసిన విషయం గుర్తు చేశారు ఆయన. డాక్టర్లు చంద్రశేఖర్,ప్రసన్న ద్వారా తనకు ప్రాణ హాని ఉందని ఫిర్యాదు చేశారు.ఇద్దరు డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని,నర్సింహాచారికి రక్షణ కల్పించాలని జర్నలిస్ట్ సంఘాల నేతలు జమాల్పూర్ గణేష్,బొబ్బిలి నర్సయ్య,పంచారెడ్డి శ్రీకాంత్,పాకాల నర్సింలు,మధు ఇంజమూరు,శుభాస్ వాగ్మారే,రజనీ కాంత్ కులకర్ణి,బాలు,మండే మోహన్,పి టి శ్రీనివాసరెడ్డి, ధనుంజయ్, డాక్టరు శ్రీనివాస్, సుదర్శన్, రమేష్ తదితరులు ఎస్ హెచ్ ఓ ను కలిసి కోరారు.

## ఘనంగా చత్రపతి శివాజీ పట్టాభిషేక దివస్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దివస్ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సమితి ఇందూర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని రైల్వే స్టేషన్ చౌరస్తా,బోర్గాం కమాన్ చౌరస్తా లలో గల శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు.శివాజీ మహారాజ్ సేవా సమితి అధ్యక్షుడు ఎం. లక్ష్మణరావు,సభ్యులు రవికుమార్,నరేంద్ర,గజనంద్,దిగంబర,రాజేంద్రప్రసాద్,శ్రీనివాస్, నారాయణ రెడ్డి,విజయ్ కుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలను ఖండిస్తున్నాం

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నిజామాబాద్ ను**

**స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం**

**విలేకరుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు.ఈ సందర్భంగా ఆయన బిజెపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని ప్రవర్తిస్తారు అనుకుంటే మళ్లి అవే అహంకారపు మాటలు మాట్లాడుతున్నారని,తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 6 నెలలలో ప్రజల విశ్వసన్ని కోల్పోయి ప్రజలంతా ఏకం అయ్యి బుద్ధి చెప్పిన ఆత్మవిమర్శ చేసుకోకుండా ఇంకా బిజెపి పైన ఏడవడం సరికాదని,రేవంత్ 15 స్థానాలు గెలుస్తామని గొప్పలు పలికి సొంత జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్సీ స్థానాల ఓటమికి బాధ్యత వహించి తక్షణమే రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. బిజెపి డబుల్ డిజిట్ గెలుస్తుందని చెప్పడం జరిగిందని ఎనిమిది స్థానాలలో ప్రజలు బిజెపిని ఆశీర్వదించి భారీ మెజారితో గెలిపించారని, పలు చోట్ల రెండో స్థానంలో గట్టి పోటీ ఇచ్చారని,కాంగ్రెస్ పార్టీకి వచ్చిన సీట్లు కూడా బిఆర్ఎస్ చీకటి ఒప్పందంతోనే చీకటి ఒప్పందం తో జరిగాయి అన్నారు.ఫోన్ టాపింగ్, కాళేశ్వరం అంశాల పైన రేవంత్ రెడ్డి, కెసిఆర్ ఒప్పందం కుదిరిందని,రేవంత్ చిహ్నాలు, గుర్తులు మార్చే శ్రద్ధ పాలన పైన పెట్టి ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తే బాగుంటదని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయకపోతే తెలంగాణ ప్రజలు నీ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని అన్నారు.డిసెంబర్ 9న ప్రతి సంవత్సరం తెలంగాణ తల్లి ఉత్సవాలను ఖండిస్తున్నామని,రేవంత్ రెడ్డి.సోనియా మెప్పు కోసం తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టె ప్రయత్నం చేస్తున్నారని,ఆనాడు బలిదేవత సోనియమ్మ అన్న రేవంత్ నేడు తెలంగాణ తల్లి అని ఆమె పుట్టినరోజు తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించడం బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి నీకు దమ్ముఉంటే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని,మత రాజకీయాలతో ఓ వర్గం మెప్పు కోసం తెలంగాణ అమరుల ఆశయాలను,ఆకాంక్షలను,ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు.ఇందూర్ అర్బన్ లో పది శాతం ఓట్లు పెరిగాయని, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటాం అని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు,జిల్లా నాయకులు, స్థానిక కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శిఖం భూములను కబ్జాదారులనుండి కాపాడండి

**తహసీల్దార్ కు, వీడిసి పిర్యాదు.**



టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్..

శిఖం భూములను కబ్జాదారులనుండి కాపాడాలని చికిలి వీడిసి, గ్రామస్తులతో కలిసి మాక్లూర్ తహసీల్దార్ షబ్బీర్ కు ఫిర్యాదు చేశారు. గ్రామశివారులోని చింతలచెరువు, రంగయ్యకుంట, వడ్యాట్ కుంట చెరువులు, చెప్పడానికే చెరువులుగా ఉన్నాయని, చెరువుల్లో గల భూములను, కబ్జాదారులు కబ్జా చేసి, యదేచ్ఛగా వ్యవసాయానికి వాడుకుంటున్నారని, ప్రశ్నించిన వారిపై దౌర్జన్యంగా దాడికి సిద్ధమవుతున్నారని, ఫిర్యాదు చేశారు. కొందరు గ్రామంలోని రాజకీయ అండదండతో, భూములను కబ్జా చేశారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చెరువు శికాం భూములకు ఫ్రెంచ్ కట్ చేయాలని వారు కోరారు. గతంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వచ్చి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ప్రశ్నించగా, స్థానిక ఎమ్మార్వో నుండి ఎటువంటి సమాధానం రాకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తున్నాయని పత్రికముకంగా వారన్నారు. చెరువు శిఖరం ఫ్రెంచ్ కట్ కొట్టించి పరిరక్షించాలంటూ గ్రామ అభివృద్ధి కమిటీ వారు ఎం ఆర్ ఓ ను కోరారు. అలాగే చెరువులకు సరియగు వ్యవస్థ లేకుండా కూడా ఒక విధంగా ఇబ్బందులకు గురవుతున్నాయని, సంబంధిత ఇరిగేషన్ అధికారులు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. చెరువుల శిఖం భూములను కబ్జాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఎడల, పైఅధికారులను సంప్రదిస్తామని వినతిపత్రములో పేర్కొన్నారు.

## డియస్పి రూపొందించిన లోగోను, రాష్ట్ర చిహ్నంగా ఆమోదించాలి

**తహసీల్దార్ కు వినతిపత్రం.**




టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

ధర్మసామాజ్ పార్టీ రూపొందించిన లోగోను,రాష్ట్ర చిహ్నంగా అమోదించాలని,మాక్లూర్ మండల ధర్మసామాజ్ పార్టీ అధ్యక్షులురమేష్ ,పార్టీ నాయకులతో కలిసి,మాక్లూర్ తహసిల్దార్ షబ్బీర్ కు, వినతిపత్రం అందించారు.తెలంగాణా రాష్ట్రం ప్రభుత్వం,చిహ్నం మార్పును ఆహ్వా నిస్తూ, ధర్మ సామాజ్ పార్టీ రూపొందించిన రాష్ట్ర చిహ్నంలో,తెలంగాణా రాష్ట్రంలోని 90%మంది బీసీ, ఎస్టీ,ఎస్సి,మైనార్టీ ప్రజల వారసత్వం ప్రేరణ సాగించడముకై,ఆ చిహ్నంలో,వెయ్యేళ్ళు ప్రజాసామ్యబద్ధంగా పరిపాలించడానికి,సరియడ రాజ్యాంగన్ని రూపొందించి అందించిన, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చిత్రం తోపాటు,దేశానికి ఎందరో ఉన్నత విద్యా వంతులను అందించిన ,ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండే,ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమానికి పునాదులు పడ్డాయని, అందుకొరకై,విశ్వవిద్యాలయ చిత్రాన్ని,తెలంగాణా రాష్ట్ర చిత్రంలో పొందు పరచడం జరిగిందని, పండుగ సాయమ్మ,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, సమ్మక్క, సారలక్క, చిత్రపటాలను రూపొందించడం జరిగిదిందని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం అమోదించ వలసినదిగా సంబందించిన పై అధికారులకు పంపివ్వాలని,తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్య క్రమములో మాక్లూర్ మండల డిఎస్పి అధ్యక్షులు రమేష్,నాయకులు సరికెల రమేష్, గంగాధర్, శ్రీహరి, వినయ్, సాయికుమార్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.


## మంగల్ పహాడ్ శివారులో ట్రాన్స్ఫార్మర్ లు ధ్వంసం..కాపర్ చోరీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని మంగల్ పహాడ్ గ్రామ శివారులో బుధవారం తెల్లవారు జామున గుర్తు తెలియని దుండగులు రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి విలువైన ఆయిల్ ను, కాపర్ వైరును ఎత్తుకెళ్లారు. మంగల్పాహాడ్ గ్రామానికి చెందిన రైతు అరుగుల నాగరాజు, సుభాష్ గౌడ్, పంట పొలంలలో గుర్తు తెలియని దొంగలు ఈచర్యలకు పాల్పడ్డారు. గ్రామ శివారులో రెండు ట్రాన్స్ఫార్మర్లను దొంగలు ఇలా రాగి కాయిల్స్ ఆయిల్ చోరీ చేయడం గత నెల రోజుల వ్యవదిలోనే ఇది నాలుగవసారి. జరిగిన చోరిపై బాధిత రైతు నాగరాజు ఎడపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. రైతు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు.

## ఎడపల్లి మండలంలో వరి నాట్లు షురూ...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

జూన్ రెండవ వారంలోకి అడిగిడినా వర్షాలు మాత్రం లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.బోరు బావుల వద్ద రైతులు వరి నారు మళ్లను సిద్ధం చేసి ఉంచుకొని రైతులు విత్తనాలు వేశారు.నారు పెరిగి పెద్దవుతున్న తరుణంలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.దీంతో నాట్లు కూడా వెనకబడి పోయాయి.ప్రస్తుతం వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులు వర్షాలు లేటవడంతో బోరుభావుల సిద్ధం చేసుకొన్న పంటపొలాల్లో వరి నాట్లు వేయడం ప్రారంభించారు.యూపీ,బీహార్ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 50మంది కూలీలు ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సిఫారం శివారులో నాట్లు వేయడం ప్రారంభించారు.వరి నాట్లకు ఎకరాకు రూ.4వేల ఐదు వందల చొప్పున కూలీ చెల్లిస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు.వర్షాలు పడతాయనే ధీమాతో వరి నాట్లు షురూ చేశామని రైతన్నలు పేర్కొంటున్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

**విద్య వ్యాపారాన్ని నియంత్రించని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలు తప్పవు**

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షుడు పి. రామకృష్ణ,**

**ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

కార్పొరేట్, ప్రైవేటు ఫీజుల దోపిడీ నియంత్రించాలని,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లి లోని ఎన్ ఆర్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.., రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా వ్యవహరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు దుయ్యబట్టారు. ఎల్కేజీ నుంచి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్నో, ఈ టెక్నో, ఐఐటి పేర్లతో తోక పేర్లను తగిలించి బోర్డులను ఏర్పాటు చేసి యదేచ్ఛగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించడం కోసం టెస్టులు నిర్వహిస్తూ అడ్మిషన్లు బహిరంగంగా నమోదు చేస్తున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు నమోదు చేసి విద్యాసంస్థలలోనే పాఠ్యపుస్తకాలు అమ్మకాలు మొదలుపెట్టి విద్యాసంస్థలోనే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారన్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజుల వివరాలను బోర్డులో ఏర్పాటు చేసి, బహిరంగపరచాలి, కానీ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారనే విషయాన్ని సంబంధిత అధికారులు గ్రహించాలన్నారు. స్కూలు ఫీజులు, అడ్మిషన్ ఫీజులు, బస్ ఫీజులు, హాస్టల్ ఫీజులు, దోబీ ఫీజులతొ పాటు రకరకాల ఫీజుల పేరుతో డబ్బులు దండుకుంటున్నా కనీసం అధికారులు పట్టించుకోని దుస్థితి నెలకొందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని నియంత్రించకపోతే పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు నరేందర్, డాక్టర్ కర్క గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఆశురు, అనిల్, సహాయ కార్యదర్శులు నిఖిల్, చందు, నాయకులు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల సాగుతో లాభాలు

**పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ**

**పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న రావినూతల గ్రామ రైతు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మార్కెట్లో నిరంతరం కూరగాయలకు మంచి డిమాండ్ ఉంటుంది. ప్రతి కుటుంబానికి యేడాదిలో 365 రోజులు కూడా వెజిటేబుల్స్ అవసరం. ఇందుకు అనుగుణంగా కొందరు రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేస్తూ.. అధిక లాభాలు గడిస్తున్నారు.ఆధునిక పద్ధతుల్లో కూరగాయలు సాగు చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు స్టేషన్ రావినూతల గ్రామానికి చెందిన రైతు వట్టికుంట సత్యనారాయణ,ఆయన తనకున్న మూడూ ఎకరాల భూమిలో ఒక ఎకరం భూమిలో ఈ సంవత్సరం నుంచి కూరగాయలను సాగును చేపట్టాడు.మరో రెండు ఎకరాల్లో పత్తి,మొక్కజొన్న సాగు చేయనున్నట్లు తెలిపారు.మారుతున్న వాతావరణ పరిస్థితులు, వాతావరణం అనుకూలంగా లేక పోవడం,మరో వైపు కూలీల కొరతతో పాటు,రేట్లు పెరగడంతో తాను తన కుటుంబ సభ్యులతో కలసి కూరగాయల సాగును ఎంచుకున్నట్లు తెలిపాడు.తన కుమారుడు నాగేశ్వరరావు చేదోడు వాదోడుగా ఉంటూ సాగులో సహాయ పడుతున్నట్లు తెలిపారు.మార్కెట్లో డిమాండ్ ఉన్నవి వేస్తే కచ్చితంగా లాభాలు వస్తాయి:సత్యనారాయణ ఎకరం కూరగాయల సాగు కోసం విత్తనాలు,ఎరువులు, పురుగుల మందులు,దుక్కి,కూలీలకు కలిపి రూ.10వేల వరకు ఖర్చులు అయ్యాయి.ప్రస్తుతం బీర, బెండ, దోస, క్యాబేజ్ సాగు చేసమని అన్నారు.ఎప్పుడూ ఒకే రకమైన పంటలు కాకుండా మార్కెట్లో డిమాండ్ ఉన్నవి వేస్తే కచ్చితంగా లాభాలు వస్తాయనీ సత్యనారాయణ అంటున్నాడు.వ్యాపారులు తమ తోట వద్దకే వచ్చి కొనుగోలు చేస్తరని అన్నారు.దీంతో రవాణా ఖర్చులు కూడా మిగులుతున్నాయి. బీర ఇంకా పూత దశలో ఉంది. రోజు ఆహారంగా తీసుకునే కూరగాయలకు అన్ని కాలాల్లోనూ డిమాండ్ ఉంది. రైతులు సంప్రదాయ పంటలతోపాటు ఉన్న దాంట్లో కొంత భూమిని కూరగాయలు, ఆకుకూరల సాగుకు కేటాయించాలి. ఒక పంటలో నష్టం వచ్చినామరో పంటలో లాభం వచ్చే అవకాశం ఉందనీ రైతు సత్య నారాయణ అన్నారు.ఇలా ధరలు మండిపోతున్న క్రమంలో రైతులు మాత్రం కూరగాయలు పండిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాకుండా పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
07-06-2023



# మొఖం లేకనే మోడీ పేరు,దేవుని పేరుతో ఓట్లు అడుక్కున్నాడు

**ఎన్నికల్లో డబ్బులు పంచి మతం పేరుతో ఓట్లు అడిగింది అరవింద్**

**ఐకెపి ఆర్పీలతో అరవింద్ డబ్బుల పంచిన ఆధారాలు ఉన్నాయి**

**అతి త్వరలో ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నాం**

**గత ఐదు సంవత్సరాల్లో మామిడిపల్లి, మాధవ నగర్ బ్రిడ్జిలు పూర్తి చేయలేని అసమర్ధ దద్దమ్మ ఎంపీ అరవింద్**

**బిజెపి, బీఆర్ఎస్ పొత్తుగా మారడం తోనే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు తగ్గాయి**

**ఎన్నికలకు ముందే ఓడిపోతాను అనుకున్న అరవింద్ అదృష్టవశాత్తు గెలవడంతో ఇష్టం వచ్చినట్టు వాగుతున్నాడు**

**కాంగ్రెస్ పార్టీలోనే సీనియర్ నాయకుడైన మాజీమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మచ్చలేని నాయకుడు**

**అభివృద్ధిలో, మతం పేరుతో ఓట్లు అడిగే విషయంలో చర్చకు అరవింద్ సిద్ధమా...?**

**అరవింద్ ను సవాల్ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల్లో తనపై ఉన్న వ్యతిరేకతకు మొఖం లేకనే మోడీ పేరు, దేవుని పేరు చెప్పి ఓట్లు అడుక్కున్నాడని, ఓట్ల కోసం డబ్బులు పంచడమే కాకుండా మతం పేరుతో ఓట్లు అడిగింది భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన ధర్మపురి అరవింద్ అని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ తాజాగా కాంగ్రెస్ పార్టీపై, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై చేసిన నిరాధార ఆరోపణలను, అహంకారపు వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. పిసిసి ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హాందాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణుతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మతం పేరుతో ఓట్లు అడిగిందని అరవింద్ ఆరోపిస్తున్నారని, కానీ ఏ కుక్క మతం పేరుతో ఓట్లు అడిగిందో అరవిందు గుర్తుంచు కోవాలని, బిజెపి నాయకులే మతం పేరుతో, దేవుని పేరుతో ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగారని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ప్రతి గ్రామంలో ఐకెపి ఆర్పీల ద్వారా మహిళలకు 300 రూపాయలు అరవింద్ ఎన్నికల్లో పంచాడని, దానిని కాంగ్రెస్ పార్టీ నాయకులు వీడియోల ద్వారా చిత్రీకరించారని, త్వరలోనే ఎలక్షన్ కమిషన్ కు దీనిపై ఫిర్యాదు చేస్తామని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఎన్నికల్లో పైసలు పంచిన అరవింద్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో డబ్బులు పంచారు అని చెప్పడం విడ్డూరంగా ఉంది అని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో పిచ్చికుక్కల అరవింద్ మాట్లాడుతున్నాడని, అరవింద్ కు ధైర్యం ఉంటే డబ్బులు పంచిన విషయంలో గానీ, అభివృద్ధి విషయంలో గాని, మతం పేరుతో ఓట్లు అడిగిన విషయంలో గానీ చర్చకు రావాలని, చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ఎంపీ అరవింద్ కు ఆయన సవాల్ విసిరారు. ఒక వినతి పత్రంతో పార్లమెంటు అభివృద్ధి కొరకు నిధులు తీసుకువస్తానని చెప్తున్న అరవింద్ గడిచిన ఐదు సంవత్సరాలలో ఎక్కడ గడ్డి పీకాడో చెప్పాలని, మామిడిపల్లి వద్ద ఇంకా పూర్తికాని రైల్వే బ్రిడ్జి గాని, మాధవ్ నగర్ వద్ద బ్రిడ్జి కానీ ఎందుకు పూర్తి చేయలేదని, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక్క కొత్త రైల్వే బ్రిడ్జిని కూడా తీసుకురాని దద్దమ్మ అరవింద్ అని మానాల మోహన్ రెడ్డి మండిపడ్డారు. కానీ సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలో మెడికల్ కాలేజీని నిర్మించారాని, అలిసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వేలాది ఎకరాలకు నీరు అందించారని, జిల్లా అభివృద్ధిలో సుదర్శన్ రెడ్డి పాత్ర ఎంతో ఉందని గుర్తు చేస్తూ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని మోహన్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ లో బిజెపి, బీఆర్ఎస్ పొత్తులుగా మారడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు తక్కువ వచ్చాయని దానిని మేము అంగీకరిస్తున్నామని, కానీ ఎన్నికలకు రెండు నెలల ముందే ఓడిపోతానని అనుకున్న అరవింద్ అదృష్టవశాత్తు గెలవడం ద్వారా పిచ్చి లేసి ఏం మాట్లాడాలో తెలియక ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఖబర్దార్ అరవింద్... ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ పైన గాని సుదర్శన్ రెడ్డి గారి పైన గాని అహంకారపు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు కూడా అవినీతికి పాల్పడలేదని సుదర్శన్ రెడ్డి గానీ, మధు యాష్కీ గౌడ్ గౌడ్, జీవన్ రెడ్డి గానీ, షబ్బీర్ అలీ కానీ, మహేష్ కుమార్ గౌడ్ గానీ, భూపతి రెడ్డి కానీ అవినీతి ఆరోపణ లేని నాయకులని, ఒక్క మచ్చ కూడా లేని నాయకులని అన్నారు. అవినీతి చేసేది, అహంకారపు మాటలు మాట్లాడేది ధర్మపురి అరవింద్ అని, నిజంగా అరవింద్ కు తన నిజాయితీ మీద నమ్మకం ఉంటే ఎన్నికల్లో ఓట్లు పంచడం విషయంలో,మతం పేరుతో ఓట్లు అడగడంలో,అభివృద్ధి విషయంలో చర్చకు రావాలని, చర్చకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని, అరవింద్ సమయాన్ని స్థలాన్ని నిర్ణయించి మాకు తెలపాలని అరవింద్ కు సవాల్ చేశారు. ఇంకోసారి కాంగ్రెస్ నాయకులపై,సుదర్శన్ రెడ్డి పై అహంకారపు మాటలు మాట్లాడినా, అసత్యపు ఆరోపణలు చేసినా బిజెపి నాయకుల బట్టలు ఊడదీసి రోడ్లపై తరిమి కొడతామని మానాల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు వేణు రాజ్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్,జిల్లా ఓబీసీ రాజ నరేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దయాకర్ గౌడ్,మీసాల సుధాకర్ రావు,సిరికొండ గంగారెడ్డి,వినయ్,నిఖిల్ పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన అన్వర్ మెమోరియల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్




**అన్వర్ మెమోరియల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్న జిల్లా జట్లు**

**అన్వర్ కన్న కలలను సాకారం చేసేందుకు కృషి చేస్తా..**

**ముగింపు కార్యక్రమంలో జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి మహమ్మద్ యాసిన్ తరాడియా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా మహిళా పురుషుల జట్లు ఫస్ట్ అన్వర్ మెమోరియల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నాయి. హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాసిన్ తరాడియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్విటేషన్ అన్వర్ మెమోరియల్ టోర్నీ విజేతగా నిజామాబాద్ జట్లు నిలిచాయి. గత రెండు రోజులుగా జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నిర్వహించిన ఈ టోర్నీ విజయవంతంగా ముగిసింది. పురుషుల విభాగంలో తుది పోరులో నిజామాబాద్, హైదరాబాద్ జట్లు తలపడగా ఫైనల్ మ్యాచ్ లో 19-14 తేడాతో నిజామాబాద్ జట్టు విజయం సాధించి టోర్నీ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంది. అదేవిధంగా మహిళల విభాగంలో నిజామాబాద్ జిల్లా మహిళల జట్టు కరీంనగర్ జట్టుపై విజయం సాధించి టోర్నీ విజేతగా నిలిచి ఛాంపియన్షిప్ ను సొంతం చేసుకున్నారు. ముగింపు కార్యక్రమానికి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి బీ. నర్సయ్య హాజరై మాట్లాడుతూ అన్వర్ జిల్లా క్రీడాలకు స్పోర్ట్స్ ఐకాన్ అని కొనియాడారు. అంతేకాకుండా ఈ మైదానం వేదికగా అన్ని విధాల క్రీడాకారులకు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచాడన్నారు. ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డి ఎస్ ఏ మైదానంలో 400 మీటర్ల ట్రాక్ తో స్టేడియం నిర్మించడానికి రాజకీయ నాయకుల పై ఒత్తిడి తీసుకువచ్చి నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి సంసముద్దీన్, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అంద్యాల లింగయ్య, యయహీయ జాఫర్ మాట్లాడుతూ అన్వర్ గత 20 సంవత్సరాలుగా డి ఎస్ ఏ మైదానానికి నిరంతరం హాజరయ్యే వాడని, హ్యాండ్ బాల్ క్రీడకు మాత్రమే కాకుండా అథ్లెటిక్స్ లోను ఆయన సేవలు మరువలేనివన్నారు. రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడాకారులను ఎంతోమందిని తయారు చేశాడని, ఆయన అకాల మరణం జిల్లా క్రీడలకు తీరని లోటుని ఆవేదన వ్యక్తం చేశారు.అర్జున అవార్డు గ్రహీత నిఖత్ ను మైదానానికి పరిచయం చేసింది అన్వర్... జిల్లా కార్యదర్శి యాసీన్ అనంతరం నిజామాబాద్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి మహమ్మద్ యాసిన్ తరాడియా మాట్లాడుతూ అప్పట్లో మహమ్మద్ అన్వర్ అథ్లెటిక్స్ కోచ్ గా వ్యవహరిస్తూ అర్జున అవార్డు గ్రహీత, బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్ ను సైతం మొట్టమొదటి సారి డి ఎస్ ఏ మైదానానికి తీసుకువచ్చి పరిచయం చేసింది ఆయనే అని తెలిపారు. అన్వర్ కన్న కలలను సాకారం చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం గెలుపొందిన వారికి మెమెంటో లు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్, మధు, షాబ్ ఉద్దీన్, యాకూబ్, అజ్మాత్ ఖాన్, అబ్దుల్ రబ్, మనితేజ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే**

**చర్యలు తప్పవు..ఏసిపి శ్రీనివాస్.**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని లేని యెడల వారిపై కఠిన చర్యలు తప్పవని బోధన్ ఏసిపి శ్రీనివాస్ వాహనదారులను హెచ్చరించారు. గురువారం సాయంత్రం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బోధన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తో కలిసి ఏసిపి శ్రీనివాస్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలు, సరైన ధ్రువపత్రాలు లేని 30 వాహనాలను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. త్రిబుల్ రైడింగ్ ,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు. మైనర్ లకు వాహనాలు ఇస్తే తల్లి తండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా సిపి కల్మేశ్వర్ ఆదేశాల మేరకు పోలీసులు, ఆర్టిఏ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రతి నెలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పట్టణ సిఐ వీరయ్య, పోలీస్ సిబ్బంది, ఆర్టిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో బడిబాట కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో నస్కల్ ప్రాథమిక పాఠశాల హరిజనవాడలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, ఉపాధ్యాయులు బాలకిషన్, గ్రామపంచాయతీ సెక్రటరీ మమత, సిఆర్పి రాజు, ఏ ఏ పీసీ చైర్మన్ హేమలత, అంగన్వాడి కార్యకర్త పద్మ, గ్రామ కారోబార్, విద్యార్థులు తల్లిదండ్రులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం సందర్భంగా ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాలలకు పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కళాశాలల ఫీజుల వివరాలు డిస్ ప్లే చేయాలి

**డిఐఈఓ కు వినతి అందజేసిన ఏఐపిఎస్యు నాయకులు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

జిల్లా వ్యాప్తంగా ఉన్న జూనియర్ కాలేజీలలో ఫీజు వివరాలతో కూడిన డిస్ ప్లే చెయ్యాలని అఖిలభారత ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డిఐఈఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా బాధ్యులు బోడ అనిల్ మాట్లాడుతు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల్లో పిఆర్వో ల ద్వారా విద్యార్థుల తల్లి దండ్రులను మాయమాటలతో గారడి చెసి అడ్మిషన్లు చేసుకున్న తర్వాత అధికంగా ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. కాబట్టి ఫీజు వివరాలు డిస్ప్లే చెయ్యని కళాశాలల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మెటీరియల్ (బుక్స్) తప్పకుండా తీసుకోవాలని,రకరకాల ఫీజులు జోడించి యాజ మాన్యాలు అదనంగా వసూలు చేస్తున్నాయన్నారు. తీరా చివారికి అడ్మిషన్ చేయించిన పీఆర్వో దొరకక చెప్పిన ఫీజు కట్టి సర్టిఫికెట్ తీసుకెళ్ళే పరిస్థితి నెలకొంటుంది అన్నారు. ఈ విదంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యసంస్థలు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని,ఇటువంటి విద్యా సంస్థలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని డిఐఈఓ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్యు నాయకులు బల్ భీమ్,అంకోష్ పాల్గోన్నారు.

# మతాల పేరుతో ఓట్లు దండుకొని ఎన్నికల్లో గెలిచారు

**బీజేపీ ఎంపీ అరవింద్ పై విమర్శలు గుప్పించిన**

**బోధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు..**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మతాల పేరుతో ఓట్లు దండుకొని ఎన్నికలల్లో గెలుపొందడం జరిగిందని బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ పై బోధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు. గురువారం బోధన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి డెలిగేట్ గంగా శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పాషా,మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లం లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని విమర్శించే అర్హత భారతీయ జనతా పార్టీ ఎంపీ అరవింద్ కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను మరమ్మతులు చేపట్టి ఆధునికరిస్తున్నారని కొనియాడారు. బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు కుమ్ముక్కై కాంగ్రెస్ పార్టీని ఓడించాయని ఆరోపించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై ఆరోపణలు మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. నియోజవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలిస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గౌసుద్దీన్,పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షుడు హరికాంత్ చారి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు దాము,మున్సిపల్ కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్,తలారి నవీన్, రమేష్,విష్ణు ఉన్నారు

# అమ్రాద్ గ్రామంలో బడిబాట

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ మండల అమ్రాద్ గ్రామంలో,గురువారం ప్రొఫెసర్జ యశంకర్ బడిబాట కార్యక్రమాన్ని,జిల్లా సెక్టోరియల్ అధికారి, శ్రీనివాస్ రావు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి, బడి బయట పిల్లలందరినీ,పాఠశాలలో చేర్చుకునేందుకు సంసిద్ధత కార్యక్రమాన్ని రూపొందించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సెక్టోరియల్ అధికారి శ్రీ శ్రీనివాస రావు హాజరై, గ్రామంలో సందర్శించి, బడిబాట కార్యక్రమం యొక్క కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలియజేశారు. గ్రామంలో ఉన్న విద్యార్థులు అందరు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సూచించారు. అంతే కాకుండా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ,బడిబాట కార్యక్రమం ప్రచారాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,మరియు ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
07-06-2023



# మీసేవ, ఆధార్ కేంద్రాల్లో అదనపు చార్జీలు

### వసూలు చేస్తే చర్యలు తప్పవు

### మెదక్ జిల్లా ఇ.డి.యం సందీప్






టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్.

స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా మీసేవ,ఆధార్ కేంద్రాల నిర్వాహకులు,ఒ స్పేయ్ (వన్ స్టాప్ సర్వీస్ ) నిర్వహకులు,సి ఎస్ సి (కామన్ సర్వీస్ సెంటర్ ) నిర్వాహకులతో రాష్ట్ర ఈ ఎస్ డి కమీషనర్ ఆదేశాల మేరకు,జిల్లా కలెక్టర్ సూచనలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎడమ్ మేనేజర్ సందీప్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని ఆన్లైన్ కేంద్రాల్లో అదనపు చార్జీలు వసూలు చేస్తే తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. ఆన్లైన్ కేంద్రాల్లో తప్పని సరిగా సిటిజన్ చార్టర్ లు ,అధికారుల పేర్లు,ఫోన్ నంబర్లను రాయలన్నారు.ఆన్లైన్ కేంద్రాల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలన్నారు.ఆన్లైన్ కేంద్రాల్లో నూతనంగా టి ఎస్ స్థానం లో టీజీ రాశీదులను అందించాలన్నారు.అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నమోదు చేయాలన్నారు.ఉన్నత అధికారులు తనిఖీ కి వచ్చినపుడు అన్ని రకాల రిజిస్టర్ లను సరైన పద్ధతిలో నమోదు చేసి చూపించాలన్నారు.రిజిస్టర్ నమోదులో పారదర్శకత పాటించక పోతే చర్యలు తప్పవన్నారు. ఆన్లైన్ కేంద్రాల్లో అదనపు రాబడి కోసం కేంద్ర సర్వీసులను ఉపయోగించుకోవాలి కానీ అదనపు చార్జీలు వసూలు చేస్తే మాత్రం తక్షణం చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆన్లైన్ కేంద్రాల్లోనీ విదివిధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు..ఈ కార్యక్రమం లో టీ జి టీ స్ డి ఎం శశికాంత్, సి ఎస్ సి డి ఎం రాజు, ఆన్లైన్ కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

## అంబం రుద్రూర్ మీదుగా ఇసుక ట్రాక్టర్లు వెళుతున్న అధికారుల నిఘా శూన్యం

### ఇబ్బందుల్లో ఆయా గ్రామాల ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలోని అంబం గ్రామం మీదుగా పట్టపగలు,సాయంత్రం,రాత్రివేళ, ఇష్టానుసారం ఇసుకతో నిండిన ట్రాక్టర్లు వెళ్తున్నాయి.అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పట్టుకొని కాపాడాల్సిన అధికారులు తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అక్రమంగా ఇసుకను తరలించడంతో భూగర్భ జలాలు నశించి పోవడంతో పాటు ఓవర్ లోడ్ కారణంగా రోడ్లన్నీ నాశనం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.దుమ్ము,ధూళి తో పాటు వాతావరణ కాలుష్యం కావడంతో ప్రజలు నిత్యం అనారోగ్య బారిన పడుతున్నారని స్థానిక ప్రజలు బాటంగా ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఆయా శాఖ అధికారులు వెంటనే స్పందించి అక్రమంగా తరలిస్తున్న ఇసుక వ్యాపారాన్ని అడ్డుకట్ట వేసి,స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## నేటి నుంచి బడిబాట కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంతోపాటు గ్రామీణ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు బాన్సువాడ మండల విద్యాధికారి పొట్లపింజర నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అనే పేర్కొన్నారు. గ్రామాల్లో బడిబాట పిల్లలను ఉపాధ్యాయులు గుర్తించి బడిలో 100% చేర్పించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనుభవం గల ఉపాధ్యాయులు విద్య బోధన చేస్తారని, నాణ్యమైన విద్య అందుతుందని, ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి,తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు.ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను, కుటుంబ పెద్దలను,ఆయన కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన విద్యాబోధన జరగాలి





### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి( బైండ్ల లక్ష్మణ్ )

సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మరమ్మతులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం హవేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లి గ్రామ పాఠశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలసి పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన విద్యాబోధన జరగాలన్నారు .శిధిలా వస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాద కరంగా తయారు చేయడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు.పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదే శించారు. పాఠశాలలు పున: ప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వివో లను ఆదేశించారు.పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదే శించారు. ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంత రించుకొని ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు తీసు కోవాలన్నారు.ఎండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో హవేలీ ఘనపూర్ తహసిల్దార్ నారాయణ, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## నేటితో తాడుకోలు గ్రామంలో ముగియనున్న

### అఖండ హరినామ సప్త హా మహోత్సవం....

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడబీ

బాన్సువాడ గ్రామీణ మండలం తాడుకోల్ గ్రామంలోని విఠలేశ్వర ఆలయంలో 23 వ సారి వార్కారి సాంప్రదాయ అఖండ హరినామ సప్తః మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా వార్కారి బాల్రాజ్ గౌడ్ మహారాజ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల,భక్తుల ,సహకారంతో నిర్వహించారు. మే 31న ప్రారంభమైన అఖండ హరినామ సప్తహ ఏడు రోజులపాటు నిర్విరామంగా కొనసాగి నేటితో ముగియనుంది. శుక్రవారం గత పూజ, గోపాలకాల,అన్న ప్రసాదం వితరణ, పూర్ణ హుతి,కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.గత 23 సంవత్సరాలుగా నిర్వి రామంగా కొనసాగుతున్న అఖండ హరినామ సప్తః మహోత్సవం విజయవంతానికి అహర్నిశలు కృషి చేస్తున్న వారకారి సాంప్రదాయ గురువులకు, విశాల హృదయంతో సహకరిస్తున్న దాతలకు, గ్రామ ప్రజలకు, గ్రామ పెద్దలకు, హిందూ బంధువులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు, తెలియజేశారు వార్కారి బాలరాజు గౌడ్ మహారాజ్. శుక్రవారం నిర్వహించే అఖండ హరినామ సప్తః ముగింపు మహోత్సవంలో గ్రామస్తులందరూ సహా కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన పాలకీభం బోయి మూడు రోజుల క్రితం కనిపించక పోవడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రుల వద్ద వెతికిన జడ తెలియక పోవడంతో బుధవారం పోలీస్ స్టేషన్లో వ్యక్తి అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేయగా గురువారం ఉదయం సబ్ స్టేషన్ ముందర నీటి గుంటలో వ్యక్తి మృతదేహం పడి ఉందని స్థానికులు తెలిపారు. సంఘటనకు సంబంధించిన సమాచారం తెలియవలసి ఉంది.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం విజయాంతం చేయండి




### ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

### మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని చంద్రుగొండ మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ అన్నారు.గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ చంద్రుగొండ గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులందరూ ఈ నెల 6వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా మీమీ గ్రామాల్లో తిరిగి ఐదు సంవత్సరాల నిండిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో లభిస్తున్న మౌలిక వసతుల గురించి తల్లిదండ్రులకు అర్థం అయ్యేలా వివరించాలన్నారు.ముఖ్యంగా సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పథకము,ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు (యూనిఫామ్), మొదటి తరగతి నుంచి ఇంగ్లీష్ మీడియం,వంటి వసతుల గురించి అర్థమయ్యేలా వివరించాలన్నారు. ప్రతి ఒక్కరు పాఠశాలలో విద్యార్థులకు చేర్పించేలా కృషి చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వం అందజేస్తున్న ఏకరూప దుస్తులు (యూనిఫామ్) ఆయా ప్రభుత్వ పాఠశాలలకు మండల డెవలప్మెంట్ ఆఫీసర్ మీ అశోక్ చేతుల మీదుగా ప్రధాన ఉపాధ్యాయులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏ పీ ఎం సంతోష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎండి వాజీదు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి,ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## స్తంభం పైనుంచి జారిపడి జూనియర్ లైన్మెన్ మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన పాత సంతోష్ 35 విధుల్లో భాగంగా గురువారం నిజం సాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామంలో విధుల్లో భాగంగా విద్యుత్ వైర్లు సరి చేస్తుండగా షాక్ తగిలి మృతి చెందాడు. జవహర్ నవోదయ విద్యాలయం వద్ద జంపర్ సరి చేసేటప్పుడు స్తంభం పైనుంచి జారిపడినట్లు ఏ ఈ లక్ష్మణ్ తెలిపారు. మృతునికి భార్య సావిత్రి ఇద్దరు పిల్లలు అభిరామ్ ఓంకార్ ఉన్నారు

## ఈటెల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేత శ్రీనివాస్ గార్గే



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

దేశంలోని అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం అయినా మల్కాజ్గిరి లో భారీ మెజార్టీతో విజయం సాధించిన బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేసిన బాన్సువాడ నియోజకవర్గం బిజెపి నాయకులు శ్రీనివాస్ గార్గే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్గిరి ప్రజలకు, ఓటర్ దేవుళ్ళకు, భారతీయ జనతా పార్టీ తరపున ప్రత్యేకంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలియజేశారు. ఆయన వెంట బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

## 14న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో జూన్ 14న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, వారి ప్రగతిని నివేదికలతో సకాలంలో హాజరు కావాలన్నారు.

## పాఠశాలలు తెరిచేలోపు ఏకరూప దుస్తుల్ని అందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి (బైండ్ల లక్ష్మణ్ )

స్థానిక హవేలీ ఘనపూర్ మండలంలోని ఫరీద్ పూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందించాలని అధికారులను ఆదేశించారు. ఏకరూప దుస్తుల కుట్టు పనిని మహిళా సంఘాలకు అప్పగించే ఉద్దేశం మహిళ సాధికారత అన్నారు. మహిళా సాధికారతతోనే సమానత్వం సాధ్యమైతుందన్నారు.జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు పాఠశాల ప్రారంభించే లోపు అనగా జూన్ 12వ తేదీలోపు అందించాలని , ఏకరూప దుస్తుల కుట్టు పనిలో నాణ్యత ప్రమాణాల పాటించాలని, తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ కోసం సేవలను సద్వినియోగం చేసుకోండి

### - మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజా



చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో నూతనంగా ప్రవేశపెట్టిన అమ్మ కోసం ప్రసవానంతర సేవలను ప్రతి ఒక్క మహిళా సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా అన్నారు. గురువారం చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలింతలు, కోసం ప్రత్యేకంగా అమ్మ కోసం ప్రసవానంతర సేవలు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గర్భిణీ స్త్రీలు ప్రసవం తర్వాత వచ్చే ఇబ్బందులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ అయిన ప్రాంతాల్లో విపరీతమైన నొప్పి, జ్వరం, రావడం. ఒక కాల్ పిక్క తీవ్రమైన నొప్పి వాపు, పొత్తికడుపులో నొప్పి, గర్భసంచి యోని నుంచి కిందకు జారటం, ఒంటి లక్షణాలు ఉన్నట్లయితే ప్రతి గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే అమ్మ కోసం ప్రసవానంతర సేవల్లో చూయించుకొని ఆరోగ్య సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (07-06-24)ff_times of varha main (13-2).qxd 6/7/2024 6:29 AM Page 5



# చింపాంజీని చూసి ప్రాణభయంతో వానార సైన్యం పరుగులు

**వినూత్నంగా ఆలోచించిన గ్రామస్తులు**

**- పరుగులు తీసిన కోతులు**



చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

రావికంపాడు లో చింపాజీ సంచారం చింపాంజీ ని చూసి పరుగులు తీసిన కొతులు. అవునండి ఇది నిజమే మీరు విన్నది.చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామ పంచాయతీలో కోతులు బెడద అధికంగా ఉండటంతో గ్రామస్తులు నిత్యం కోతుల బారిన పడి ప్రమాదాలకు గురవుతున్నారు.దీంతో విసిగిపోయిన గ్రామస్తులు ఒక నిర్ణయానికి వచ్చి గ్రామపంచాయతీ నిధుల ద్వారా కోతులను గ్రామం నుంచి తరిమివేయాలని తీర్మానించుకొని చింపాంజీని పోలిన డ్రెస్సు మాస్క్ ను కొనుగోలు చేసి గ్రామపంచాయతీ కార్మికుడి వేసి గ్రామంలో తిప్పారు.చింపాంజీ డ్రెస్ వేసుకున్న వ్యక్తిని కోతులు చూసి నిజమైన చింపాంజీ వచ్చిందని కోతులన్నీ భయభ్రాంతులకు గురై పరుగులు పెట్టాయి.దీంతో గ్రామపంచాయతీ కార్యదర్శి చేసిన ప్రయత్నం సఫలం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ మాట్లాడుతూ.గ్రామంలో కోతులు బెడద అధికంగా ఉండటంతో గ్రామస్తుల తీర్మానం మేరకు గ్రామపంచాయతీ నిధుల నుంచి 15వేల రూపాయలు వెచించి చింపాంజీ ఆకారం ఉన్న మాస్కుని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ మాస్కు పంచాయతీ కార్మికులు వేసి గ్రామంలో తిప్పడం జరిగిందన్నారు చింపాంజీ ఆకారంలో ఉన్న వ్యక్తిని చూసి కోతులు సైతం భయభ్రాంతులకు గురై అడవి వైపు పరుగులు పెట్టాయన్నారు.ఇలానే నాలుగు రోజులు పాటు గ్రామంలో తిప్పి కోతులు అన్నింటిని అడవిలోకి పంపించే ప్రయత్నం చేస్తామని తెలిపారు.

# అనుమానస్పద స్థితి లో వ్యక్తి మృతి



టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

వివరలలోకి వెళ్లగా తిరుమలగిరి మున్సిపాలిటీకి చెందిన కోడిదల ఉప్పలయ్య వెంకయ్య, వయస్సు 52 సంవత్సరములు అనే వ్యక్తి తిరుమలగిరి శివారులో గల తన క్షేత్రం లో అనుమాస్పద స్థితి లో ఉరి వేసుకొని మృతి చెందినాడు. తన భార్య కోడిదల నర్సమ్మ పిర్యాది మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నాము ఎస్సై తిరుమలగిరి.

# ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగం ఎంపిక పోటీలను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సౌజన్యంతో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి చదరంగం ఎంపిక పోటీలను విజయవంతం చేయాలని ఉమ్మడి చెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రహమాన్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, జూన్ 6న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గోలేటి టౌన్ షిప్ లోని టిబిజికెఎస్ యూనియన్ కార్యాలయంలో బాల బాలికలకు ఓపెన్ టు ఆల్,అండర్-9,అండర్-13 జిల్లా స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీలు స్విస్ లీగ్ పద్ధతిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే అండర్- 9, 11, 13, 15 వయస్సు గ్రూపులలో క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులతో సత్కరించడం జరుగుతుందని తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులకు ఉచితంగా మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. మరిన్ని వివరాలకు చెస్ ఆర్బిటార్ అంబాల కల్పన, సెల్ నెంబర్ 8978146456 ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రభుత్వ పాఠశాలలో విద్యాను అభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు కోరారు. పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన బడిబాట కార్యక్రమంపై మెప్మా ఆర్పి లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, వారికి బడిబాట కార్యక్రమం రోజువారి ప్రణాళికను వివరించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు గురించి విద్యార్థుల తల్లిదండ్రుల వివరించి, వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం విద్యానగర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం నీలోఫర్ కు విద్యార్థుల ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ రీసెర్చ్ పర్సన్ సదయ్య, మెప్మా ఇంచార్జ్ టిఎంసి రఘురాం, సిబ్బంది, ఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ ఏది!

- అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్ చేస్తూ ఫీజుల దందాకు నెలకొల్పుతున్న అకాడమీలు
- గుర్తింపు లేని కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలను గుర్తించండి
- విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే తరగతులు ఎలా ప్రారంభిస్తారు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ప్రవేట్ కార్పొరేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ ఏది..గుర్తింపు లేని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయని గుర్తింపు లేని కళాశాలలు, అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేస్తున్న అకాడమీలను గుర్తించి ఆ అకాడమీ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి రవి కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పర్మిషన్స్ లేకపోయినా అడ్మిషన్లు చేస్తూ కోట్ల రూపాయలను దండుకుంటున్నాయన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకుండానే కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు తరగతులు ఎలా ప్రారంభిస్తారని ఆయన ప్రశ్నించారు. కొన్ని కళాశాలలో అడ్మిషన్లు అయిపోయాయని బోర్డు పెట్టడం బాధాకరమన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజులు మోతలు మోగిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారు తప్ప గుర్తింపు లేని కళాశాలలును గుర్తించి ఆ కళాశాలల పై చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలను నియంత్రించడంలో ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు గానీ ద్వంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను సంతలో సరుగ్గా మార్చేశాయని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆయా విద్యా సంస్థలు మార్కెట్ కేంద్రాలుగా మార్కెట్ చేస్తూ విద్యను పూర్తిగా వ్యాపార పరం చేస్తున్నా జిల్లా కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆయా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల కళాశాలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అడ్మిషన్స్ తీసుకుంటే డొనేషన్లు బుక్స్ కు సెపరేట్, యూనిఫామ్ సపరేట్ ఫీజులు వసూలు దందాకు పురికొల్పుతున్నారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ఈ జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ తర్వాత విద్యా రంగంలో అభివృద్ధి చెందుతున్న నిజామాబాద్ నగరంలో వివిధ అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్ చేస్తూ ఫీజుల దందా చేస్తున్న అకాడమీయులపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల సంఖ్యకనుగుణంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయడం, సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించడం, శిథిలా వస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య నిజామాబాద్ జిల్లా సమితి కోరుతుందన్నారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అంజలి, నాయకులు కుశాల్, టోకు పాల్గొన్నారు.

# రక్త దానం, అవయవ దానంతో మరొకరికి ప్రాణదానం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం, అవయవ దానం చేయాలని, రక్తదానం, అవయవదానం తో మరొకరికి ప్రాణదానం చేయవచ్చునని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి సత్యపాల్ రెడ్డి తెలిపారు. తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ మిత్రుడు పట్టణానికి చెందిన దామెర అభిలాష్ తన 27వ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసి, అనంతరం అవయవ దాన అనుమతి పత్రాన్ని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి సత్యపాల్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ, ముందుగా అభిలాషకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, అభిలాష్ తన పుట్టినరోజు సందర్భంగా రక్తదానంతో పాటు అవయవదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని, రంజిత్ కుమార్, అభిలాష్ లను అభినందించారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రక్తదానం, అవయవదానానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సూపర్వైజర్ కందుల మాధవి, పిఆర్ఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం మండలంలోని అందుగుల పేట, బొక్కల గుట్ట గ్రామపంచాయతీలను సందర్శించి, గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా అందుగులపేట గ్రామపంచాయతీలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విఓ లీడర్లు, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల విద్యా వనరులు కేంద్రంలో పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కూల్చివేత

**అధికారుల కక్ష సాధింపు చర్యల మీద ఆగ్రహం వ్యక్తం చేసిన**

**బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఇందిరా నగర్ లో అవసం ఉండే ప్రతి ఒక్కరి బాగు కోసం పాటు పడే బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మీద కక్ష సాధింపు చర్యల లో భాగంగా అధికారులు పార్టీ కార్యాలయం కూల్చి వేశారు.బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన బస్తివాసులు గత కొన్ని సంవత్సరాలుగా పొట్టకూటికోసం రోడ్డు పక్కన షెడ్లు తీసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.హఠాత్తుగా రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బందిని తీసుకొని వచ్చి నిరుపేదల చిరు వ్యాపారాలపై నిర్దాక్షిణ్యంగా విరుచుకు పడ్డారు.పేద ప్రజలు ఎంత ప్రాధేయ పడుతున్నా వినకుండా ప్రతి షెడ్డు ను నేలమట్టం చేసి పేదల కడుపు మీద కొట్టారు.సంఘటన స్థలంకు చేరుకున్న డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో పేదలను కంటికి రెప్పలా కాపాడుకున్నామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదల పొట్ట మీద కొట్టి దారుణం సృష్టించిందని ఇలాంటి చర్యలు సరికాదని,పేదల మీద ఇలా పేదవాళ్లతో కలిసి పోరాడుతా.

# వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని కలిసిన సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

**ఈటల రాజేందర్ విజయం సాధించిన నేపథ్యంలో**

**వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కి శుభాకాంక్షలు తెలిపిన అసోసియేషన్ సభ్యులు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

వివేకానందనగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో కూకట్ పల్లి డివిజన్ సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసారు. మల్కాజిగిరి పార్లమెంట్ లో ఈటల రాజేందర్ విజయం సాధించిన నేపథ్యంలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు శంకర్, కాశిరెడ్డి, ప్రదీప్, రమణారెడ్డి, చంద్ర శేఖర్, ప్రవీణ్, హరి, ఫణి, జనార్ధన్, చంద్రప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
07-06-2023


## రాందేవ్ రావు హాస్పిటల్ కు ఎక్సలెంట్స్ ఎన్విరాన్మెంటల్ అవార్డు ను అందజేసిన రాష్ట్ర ప్రభుత్వం

**ఈ అవార్డు రావడం తమకెంతో సంతోషం గా ఉంది..**

**ఈ అవార్డు ను హాస్పిటల్ ఆయాలు, వార్డు బాయ్స్ లకు అంకితం.**

**. సిఈఓ డాక్టర్ యోబు**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొనికూకట్ పల్లి లోని ప్రముఖ రాందేవ్ రావు ఆసుపత్రి కి ఎక్సలెంట్ ఇన్ ఎన్విరాన్మెంటల్ అవార్డు.లభించింది.ఈ అవార్డు ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు, పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ భవన్ లో ఎక్సలెంన్స్ ఎన్విరాన్మెంటల్ పరఫార్మెన్స్ అవార్డు ను హాస్పిటల్ యాజమాన్యానికి అందజేశారు.ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చే గతం లో బెస్ట్ హాస్పిటల్ అవార్డు తో పాటు అనేక పలు అవార్డు లను రాందేవ్ రావు హాస్పిటల్ కు దక్కాయి.తెలంగాణ రాష్ట్రం లో రెండు ప్రవేట్ హాస్పిటల్స్ కు మాత్రమే ఈ గుర్తింపు ఉందన్నారు. హైదరాబాద్ లోని రాందేవ్ రావు హాస్పిటల్ కు మాత్రమే ఈ అవార్డు దక్కిందని అన్నారు. ఈ అవార్డు ను హాస్పిటల్ ఆయాలు,వార్డు బాయ్స్ లకు అంకితం చేస్తున్నట్లు హాస్పిటల్ యాజమాన్యం వారు, విక్రమ్ దేవ్ రావు, మీరా రావు, ప్రవీణ్ రావు,అపర్ణా రావు తెలిపారు. గతంలో 2022 సంవత్సరం లో కూడ బెస్ట్ ఆరోగ్య శ్రీ సేవలు అందిస్తున్న హాస్పిటల్ గా గుర్తింపు వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం, నాసా, ర్సింగ్ ఎక్సన్స్ అవార్డు ను రాందేవ్ రావు హాస్పిటల్ అందుకుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె కమలాకర్ మాట్లాడుతూ సేవలను మరింత ముందుకు తీసుకెల్లాలని ఇంకా అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గుండెకు సంబందించిన శస్త్ర చికిత్స విభాగలను ప్రారంభించాలని అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డు రావడం చాలా సంతోషం గా ఉందని ఆసుపత్రి సిఇఓ డాక్టర్ యోబు తెలియ జేశారు.ఈ అవార్డు గ్రీన్ ఛాంపియన్ అవార్డు బయో మెడికల్ బెస్ట్ మేనేజ్మెంట్ కేటగిరి లో ప్రదానం చేసినట్టు గా తెలంగాణ లో రెండు హాస్పిటల్స్ కు మాత్రమే అవార్డు ప్రదానం చేసినట్టు గా రాందేవ్ రావు హాస్పిటల్ సిఈఓ డాక్టర్ యోబు తెలియజేసారు. ఈ అవార్డు రావడం తమకెంతో ఆనందం గా ఉందని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు...

## కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యల పరిష్కారంలో స్పందించని యాజమాన్యం




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కన్వేయన్స్ డ్రైవర్లు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని,వాటిని పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తిస్థాయిలో స్పందించడం లేదని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ ఆరోపించారు.ఏరియాలోని రామకృష్ణాపూర్ ఓసిపి లో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ల సర్వ సభ్య సమావేశం యూనియన్ నాయకుడు కృష్ణ అధ్యక్షతన గురువారం నిర్వహించగా,ఈ సమావేశానికి దూలం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు ఓపి కార్మికులు, కన్వేయన్స్ డ్రైవర్లు యూనియన్ లో చేరగా,వారికి యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కన్వేయన్స్ డ్రైవర్లకు ముఖ్యంగా సిఎంపిఎఫ్ అమలు విషయంలో సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేయడం జరిగిందని,కాగా వాహనాల యజమానులు కార్మికులకు సిఎంపిఎఫ్ అమలు చేయవద్దని హైకోర్టు,సుప్రీంకోర్టులను ఆశ్రయించడం జరిగిందని,కోర్టుల సైతం కార్మికుల పక్షాన తీర్పును ఇవ్వడం శుభ పరిణామం అని తెలిపారు. సింగరేణి యాజమాన్యం సైతం కన్వేయన్స్ డ్రైవర్లకు వెంటనే సిఎంపిఎఫ్ అమలయ్యే విధంగా చొరవ తీసుకోవాలని,వెంటనే కార్మికుల సిఎంపిఎఫ్ నెంబర్ను కేటాయించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా సంవత్సర కాలం నుండి వాహనాల యజమానుల బిల్లుల నుండి సిఎంపిఎఫ్ కోసం 15 శాతం మినహాయించిన డబ్బులను కార్మికుల ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కన్వేయన్స్ డ్రైవర్లకు ప్రతినెల 7న వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని,డ్రైవర్లందరికీ ఆసుపత్రి పుస్తకాలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కన్వేయన్స్ వాహనాల యజమానులు తమ సమస్యల పరిష్కారానికి జూన్ 5 నుండి చేస్తున్న సమ్మెపై యజమాన్యం స్పందించి, వాటిని పరిష్కరించే దిశగా చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కన్వేయన్స్ డ్రైవర్స్ ఏరియా కమిటీ అధ్యక్షుడు కే తిరుపతి, కార్యదర్శి యు రవి, నాయకులు ఎండి చాంద్ పాషా, కుమారస్వామి,ఎం రమేష్,బి వెంకటేష్, ఎండి రాజ్ మహమ్మద్,ఎండి సాజిత్,కే తిరుపతి, ఏ రాజు, ఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తొలకరి వర్షాలతో రైతుల్లో ఆనందం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



వర్షాకాలం ప్రారంభం కాగానే ఎడపల్లి మండలంలో వర్షాలు ఎడతెరిపి లేకుండా కురియడంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. జూన్ మొదటి వారంలోనే రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినా వర్షాలు మాత్రం కురియలేదు.దీంతో రైతుల్లో సంకోచం ప్రారంభమైంది.గడిచిన ఎండాకాలంలో ఎండలు తీవ్రంగా ఉండడంతో భూగర్భ జలాలు తీవ్రంగా అడుగంటి పోయాయి, దీంతో బోర్లన్నీ ఒట్టిపోయాయి. కొన్ని బోర్ మోటార్లు ఆగుతూ నీటిని తోడుతున్నాయి. వర్షాకాలం ప్రారంభమై వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించడంతో రైతుల్లో ఆనందం నెలకొంది, పంటలు వేయడానికి కొంత మంది రైతులు నారుమళ్లు సిద్ధం చేసుకున్నారు. గురువారం ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షం కురియడంతో రైతుల్లో ధీమా వ్యక్తమవుతోంది. పంటలు సాగు చెయ్యొచ్చు అనే నమ్మకం ఏర్పడిందని పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురియడంతో పొలం పనుల్లో రైతులు, కూలీలు నాట్ల పనుల్లో బిజీబిజీగా ఉండనున్నారు.

# 'సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్‌కి న్యాయం'

**బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




మియాపూర్ ఎక్స్ రోడ్ పరిధిలోని "పల్కో సెక్యూరిటీస్ ఆఫీస్ " ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్న సెక్యూరిటీ కార్మికుడు,ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కొన్ని అనువార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది. సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ కు రావలసిన గత మార్చ్, ఏప్రిల్ గత రెండు నెలల జీతం బకాయి వేతనం ఇవ్వాల్సి ఉ ఒడగా పల్కో సెక్యూరిటీ ఆఫీస్,వేత్తనం ఇవ్వకుండా దుర్భాష లాడి ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ ను బెదిరించి పంపించేవాడు,ఆ సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో తోటి మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కి జరిగిన అన్యాయం గురించి చెప్పారు,ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన సెక్యూరిటీ పాల్కో సెక్యూరిటీస్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ కు మార్చ్,ఏప్రిల్,రెండు నెలల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి,సెక్యూరిటీ ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కు రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది. ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్,సుదర్శన్, జగన్, ప్రేమ్ పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశమైన వివేక్ కుటుంబం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలుపొందగా గురువారం హైదరాబాద్ లో చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కుటుంబ సమేతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేయగా, పెద్దపల్లి ఎంపీగా ఘనవిజయం సాధించిన గడ్డం వంశీకృష్ణ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు ట్యాంక్ బండ్ పై గల కాకా వెంకటస్వామి విగ్రహానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సైతం గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందజేసి, ఎంపీ ఎన్నికల్లో 8 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే వివేక్ సతీమణి, విశాఖ ఇండస్ట్రీస్ ఎండి గడ్డం సరోజ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో ఎరువులు, విత్తనాలు**

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**స్కూల్ యూనిఫామ్ లను సకాలంలో అందించేలా చర్యలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9న జరుగనున్న గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. వానాకాలం సీజన్ పంటల సలాగుకు సంబంధించి జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి అన్ని ప్రభుత్వ బడులలో విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లు అందించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. పై అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతికుమారి ఉన్నతాధికారులైన రాష్ట్ర డీజీపీ రవిగుప్తా, టీజీపీఎస్సీ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తదితరులతో కలిసి ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిచారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీ.ఎస్ సూచనలు చేశారు. అదేవిధంగా ఎరువులు, విత్తనాలు, విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, అన్ని నివాస ప్రాంతాల్లో ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచి నీటి సరఫరా, కలెక్టరేట్ సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్లాస్టిక్ బాటిళ్లను వినియోగించకుండా చూడడం తదితర అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల క్రతువును రాష్ట్రంలో ఎలాంటి లోటుపాట్లు, అపశ్రుతులు తావులేకుండా విజయవంతంగా నిర్వహించడం పట్ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లను, పోలీస్ కమిషనర్లను, ఎస్పీలను ఈ సందర్భంగా అభినందించారు.

**హాజరుకానున్న 12,833 మంది అభ్యర్థులు 41 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు.. కలెక్టర్**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై సూచనలు చేశారు. జిల్లాలో 12,833 మంది అభ్యర్థులు గ్రూప్-1 పరీక్ష రాయనుండగా, వారి కోసం 41 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సాఫీగా నిర్వహించాలని, చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు, రూట్ ఆఫీసర్లకు పరీక్షల నిర్వహణ విధులపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, మంచినీరు, అవసరమైన పక్షంలో వెంటనే ఫస్ట్ ఎయిడ్ చికిత్స అందించేలా ఏఎన్ఎంలను నియమించాలని, సమయాన ుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. 144 సెక్షన్ అమలు చేస్తూ, ఎగ్జామ్ సెంటర్ల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసివేయించాలన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో ఓఎంఆర్ పద్దతిలో ప్రిలిమినరీ పరీక్ష జరుగుతుందన్నారు. అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచి పరీక్షా కేంద్రాల లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, ఉదయం పది గంటలకు మెయిన్ గేట్లు మూసివేస్తారని తెలిపారు. బయో - మెట్రిక్ హాజరు స్వీకరణ కోసం ఈసారి ప్రత్యేకంగా ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేస్తున్నారని, 160 మంది అభ్యర్థులకు ఒకటి చొప్పున బయో-మెట్రిక్ యంత్రాన్ని సమకూర్చాలని, అదనపు యంత్రాలను కూడా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. సెల్ ఫోన్లు, ఇతర అన్ని రకాల ఎలక్ట్రానిక్ ఉపకారణాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్ నుండి ప్రశ్న పత్రాలు, ఇతర సామాగ్రిని పరీక్ష కేంద్రాలకు తరలించాలని, పరీక్ష ముగిసిన అనంతరం కూడా పూర్తి భద్రతా నడుమ ఓ.ఎం.ఆర్ షీట్లను స్ట్రాంగ్ రూమ్ కు చేర్చాలని అన్నారు. రీజినల్ కో ఆర్డినేటర్, చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా పేర్కొనబడిన తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు.

**అందుబాటులో సరిపడా ఎరువులు విత్తనాలు...**

కాగా, జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు, విత్తనాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 6700 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని, మరో 830 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ కోసం సిద్ధంగా ఉన్నాయని వివరించారు. అదేవిధంగా యూరియా, డీ.ఏ.పీ, కాంప్లెక్ ఇతర అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఎరువులు, విత్తనాల నిల్వలు పూర్తి స్థాయిలో ఉన్నందున, ఎక్కడ కూడా రైతులకు కొరత ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భీంగల్ ప్రాంతంలో ఒకింత ఎక్కువ మోతాదులో రైతులు పత్తి పంట సాగు చేస్తారని, వారికి పత్తి విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రైవేట్ డీలర్లు, వ్యాపారాలు కృత్రిమ కొరత సృష్టించకుండా గట్టి నిఘా ఉంచాలని, పోలీస్, రెవెన్యూ అధికారులను సమన్వయము చేసుకుని ఎరువులు, విత్తన డీలర్ షాపులను విస్తృత స్థాయిలో తనిఖీలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. స్టాక్ రిజిస్టర్ల నిల్వలను, విత్తనాల నాణ్యతను పరిశీలించాలని, అవకతవకలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నకిలీ, నాసిరకం విత్తనాలపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని, జిల్లాలో ఏ ఒక్క రైతు కూడా నకిలీ విత్తనాలు, ఎరువుల కారణంగా నష్టపోకుండా పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని హితవు పలికారు.

సకాలంలో యూనిఫాం లు అందించేందుకు కృషి చేయాలి..

ఇదిలాఉండగా, బడులు తెరుచుకునేందుకు మరో ఐదు రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్న దృష్ట్యా విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్ లు అందించేలా కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో 110,746 యూనిఫామ్ లను తయారు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 47,409 యూనిఫామ్ లు సిద్ధం అయ్యాయని, మిగితా వాటిని ఐదు రోజుల వ్యవధిలో కుట్టు పని పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు కనీసం 10 వేలకు తగ్గకుండా ఏకరూప దుస్తులు స్టిచ్చింగ్ చేసేలా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. యూనిఫామ్ ల తయారీ ప్రగతికి సంబంధిన వివరాలతో ఆయా మండలాల వారీగా ప్రతిరోజూ తనకు నివేదికలు పంపాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నివాస ప్రాంతాలలో తాగునీటి సరఫరా తీరును పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే జరిపించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వినియోగాన్ని విడనాడాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ తరుణ్ చక్రవర్తి, డీఈఓ దుర్గాప్రసాద్, గ్రూప్-1 పరీక్షల ప్రాంతీయ సమన్వయకర్త రామ్మోహన్ రావు, మెప్మా పీ.డీ రాజేందర్, విత్తన అభివృద్ధి సంస్థ అధికారి శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 994878066

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
07-06-2023

7

# నిబంధనల ప్రకారం గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ త్రాగు నీటి కనెక్షన్ల సర్వే, స్కూల్ యూనిఫారంల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిబంధనల ప్రకారం పక్కగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ త్రాగు నీటి కనెక్షన్ల సర్వే, స్కూల్ యూనిఫాంల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు,తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్ లో టి.జి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పకడ్బందీగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లు నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 897 పరీక్ష కేంద్రాల్లో 4 లక్షల 3 వేలకు పైగా అభ్యర్థులు ప్రిలిమ్స్ పరీక్ష రాయడం జరుగుతుందని, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు కొత్తగా సీనియర్ అధ్యాపకులను, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ ను రీజినల్ కోఆర్డినేటర్లుగా నియమిస్తున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష కోసం పటిష్టమైన ఏర్పాటు చేయాలని , వానాకాలం పంటకు సమృద్ధిగా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని, త్రాగునీటి సరఫరా లో ఏలాంటివి ఇబ్బందులు రాకుండా చూడాలని, మిషన్ భగీరథ నీరు ప్రతి గడపగడపకు అందించేలా చర్యలు తీసుకోవాలని, రైతులు లైసెన్సు పొందిన డీలర్ల వద్ద నుంచి రసీదు పొంది విత్తనాలు కొనుగోలు చేయాలని , పాఠశాల లు ప్రారంభానికి ముందే ఏకరూప దుస్తులు విద్యార్థులకు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్ఓ పద్మశ్రీ, అదనపు ఎస్పీ మహేందర్, డిఆర్డిఏ శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి రాధా కిషన్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, ఏవో యూనస్ , మెప్మా పీడీ ఇందిరా, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ హుస్సేన్ , ఇతర జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్టాక్ మార్కెట్‌లో అతిపెద్ద కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)..

ఈ సందర్భంగా రిటైల్ ఇన్వెస్టర్లు రూ.30లక్షల కోట్లు నష్టపోయారని రాహుల్ గాంధీ అన్నారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే ఐదు కోట్ల కుటుంబాలకు వారెందుకు నిర్దిష్టంగా సూచనలు చేశారని రాహుల్ ప్రశ్నించారు. పెట్టుబడులు పెట్టాలని సూచించడం వారి పనా? స్టాక్ వ్యవహారాల్లో అవకతవకలకు పాల్పడినందుకు సెబీ దర్యాప్తును ఎదుర్కొంటున్న బిజినెస్ గ్రూప్‌నకు చెందిన ఒకే మీడియాకు ఇద్దరూ ఎందుకు ఇంటర్వ్యూలు ఇచ్చారు? బీజేపీకి, బూటకపు ఎగ్జిట్ పోల్స్ నిర్వాహకులకు, అలాగే ఎగ్జిట్ పోల్స్‌కు ఒక రోజు ముందు పెట్టుబడులు పెట్టి, ఐదు కోట్ల మంది వేతనాలను పణంగా పెట్టి పెద్ద మొత్తంలో లాభాలు ఆర్జించిన ఆ బూటకపు విదేశీ ఇన్వెస్టర్లకు మధ్య గల సంబంధం ఏమిటి? అని రాహుల్ ప్రశ్నించారు. మొత్తంగా ఈ అంశంపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. భారత రిటైల్ ఇన్వెస్టర్లను పణంగా పెట్టి వేలాదికోట్ల రూపాయలను ఎవరో సంపాదించారు. షేర్లు కొనాలని ప్రధాని, హోం మంత్రి వారికి సూచనలు చేశారు. అందువల్లే దీనిపై సవివరమైన దర్యాప్తు జరగాలని కోరారు. ప్రధాని మోడీపై, అమిత్‌షాపై, ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన వారిపై విచారణ చేపట్టాలన్నారు.

# అసలేం జరుగుతుంది..?

- గులాబీ పార్టీ లో అంతర్మాధనం
- ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రాఫ్ పడిపోయింది
- ఎంపీ ఎలక్షన్లపై కేసీఆర్ రహస్య సర్వేలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి (బైండ్ల లక్ష్మణ్ ):



ఉమ్మడి మెదక్ జిల్లాలో అధికారంలో ఓ వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా తన ప్రభావాన్ని కోల్పోతున్నది. సరిగ్గా ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పోల్చితే పార్టీ గ్రాఫ్ మరింతగా పడిపోయింది. మెదక్ పార్లమెంట్ పరిధిలో సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, నర్సాపూర్, మెదక్, సంగారెడ్డి, పటాన్ చెరు అసెంబ్లీ సెగ్మెంట్లుండగా మెదక్ మినహా మిగతా ఆరు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు పడిన ఓట్లు పడతాయని ఆశించిన ఆ పార్టీకి ఓటర్లు షాక్ ఇచ్చారు. ఉద్యమాల గడ్డ సిద్దిపేటలో కూడా బీఆర్ఎస్ 2 వేల పైచిలుకు మాత్రమే మెజార్టీ రావడం గమనార్హం. అసెంబ్లీ ఎన్నికల్లో హరీష్ రావుకు 81,620 మెజారిటీ వచ్చిన విషయం తెలిసిందే. గజ్వేల్, సిద్దిపేట వంటి ప్రాంతాల్లో కూడా బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోవడాన్ని పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతర్మథనంలో పడ్డారు. మున్ముందు ఆ పార్టీలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోనున్నాయని రాజకీయంగా ఆసక్తి నెలకొంది.

### సంగారెడ్డి, పటాన్ చెరులలోనే బీఆర్ఎస్‌కు లక్ష ఓట్ల మైనస్

ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో బీఆర్ఎస్ పార్టీకి 6,68,955 ఓట్లు వచ్చాయి. పార్లమెంట్ ఎన్నికలకు వచ్చే సరికి ఆ సంఖ్య అమాంతం 3,96,790 ఓట్లకు పడింది. అంటే ఆరు నెలల్లో ఈ ఏడు సెగ్మెంట్లలో 2,72,165 మంది ఓటర్లు బీఆర్ఎస్ కు దూరం అయినట్లు లెక్కలు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో హరీష్ రావుకు 1,05,514, మెదక్ పద్మాదేవేందర్ రెడ్డికి 76,969, నర్సాపూర్ లో సునితా లక్ష్మారెడ్డికి 88,410, దుబ్బాకలో ప్రభాకర్ రెడ్డికి 97,879, పటాన్ చెరులో మహిపాల్ రెడ్డి 1,05,387, గజ్వేల్ లో కేసీఆర్ కు 1,11,684, సంగారెడ్డి లో చింతా ప్రభాకర్ కు 83,112 ఓట్లు వచ్చాయి. సంగారెడ్డిలో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు కేవలం 27,874 ఓట్లు మాత్రమే రావడంపై ఆ పార్టీ క్యాడర్ తీవ్ర ఆందోళన చెందున్నది. పటాన్ చెరులో కూడా ఈ ఎన్నికల్లో కేవలం 54,581 ఓట్లు మాత్రమే వచ్చాయి. సంగారెడ్డి, పటాన్ చెరులలోనే లక్షకు పైగా ఓట్లు తగ్గడం ఆందోళన కలిగిస్తున్నది.

### క్యాడర్ అంతర్మథనం...

పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో బీఆర్ఎస్ క్యాడర్ అంతర్మథనంలో పడింది. ఎమ్మెల్యేలతో పాటు, ఇతర నాయకులు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు కూడా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సిద్దిపేట, గజ్వేల్, సంగారెడ్డి, పటాన్ చెరు వంటి ముఖ్యమైన సెగ్మెంట్లలోనే పార్టీ గ్రాఫ్ పడిపోతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించుకుంటున్నారు. మున్ముందు ఇంకా గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలున్నాయని చర్చించుకుంటున్నారు. పార్టీ నాయకత్వాన్ని కాపాడుకోవడం పార్టీ అధిష్టానానికి ఇప్పుడు పెద్ద తలనొప్పి వ్యవహారమేనని ఈ పార్టీ చెందిన సీనియర్ నాయకుడు ఒకరు ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ నుంచి క్యాడర్ ఇతర పార్టీల్లోకి చేరే అవకాశం లేకపోలేదన్నారు.

### భారీగా ఖర్చు చేసినా కరుణించని ఓటరు..

అధికార కాంగ్రెస్, బీజేపీ పార్టీ అభ్యర్థుల కంటే బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్థిక, అంగబలం ఉన్నవారు. ఖర్చు కూడా వెనకడలేదని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. పోల్ మేనేజ్ మెంట్ విషయంలో కూడా బీఆర్ఎస్ వర్గాలు పక్కాగా పనిచేశాయంటున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా, క్యాడర్ మొత్తంగా పనిచేసినప్పటికీ ఓటర్లు మాత్రం బీఆర్ఎస్ కు ఓటు వేయలేదని పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. అయితే పార్టీ పరంగా వచ్చిన డబ్బులను నేతలు జేబుల్లో పెట్టుకున్నారని, ఓటరు వద్దకు చేరలేదని ఆ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో తిట్టిపోసుకుంటున్నారు. మొత్తంగా ఓ వైపు అధికార పార్టీ మరో వైపు, ఆరు నెలల క్రితం వరకు అధికారంలో ఉన్న పార్టీలు అర్థ, అంగబలంతో పోటీ పడగా బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు ఘన విజయం సాధించడం రాష్ట్రంలో చర్చనీయాంశమైంది. సమయం, సందర్భం వస్తే ఓటర్లు తాము నచ్చిన వారికే ఓట్లు వేస్తారని ఆ ఎన్నికల్లో మరోసారి రుజువు అయ్యిందని చెప్పుకోవచ్చు.

# తొలి ప్రాధాన్యంలో తేలని ఫలితం

(మొదటి పేజీ తరువాయి)..

గతంలోలాగే ఎలిమినేషన్ ప్రక్రియ వరకు కౌంటింగ్ చేరడం ఖాయంగా కనిపిస్తోంది. దీన్ని బట్టి ఫలితం శుక్రవారం లేదా శనివారం వెలువడే ఛాన్స్ ఉంది.

### లెక్కింపు సరిగా లేదన్న బీఆర్ఎస్ అభ్యర్థి

మూడవ రౌండ్‌లో లెక్కింపు సరిగా జరగలేదని 1100 ఓట్లు లెక్కించకుండానే కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ చూపించారని బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక అభ్యర్థికి మేలు చేసే విధంగా కౌంటింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారని రిటర్నింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. నాలుగో రెండు కౌంటింగ్ నిలిపివేయాలని కోరారు. దీంతో నాలుగో రౌండ్ కౌంటింగ్ రాత్రి 9 గంటల వరకు ప్రారంభించలేదు. ఓటమిని జీర్ణించుకోలేకనే ఎన్నికల అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తెలిపారు. దాంతో గురువారం సాయంత్రం కౌంటింగ్ కేంద్రాల వద్ద గందరగోళ పరిస్థితి నెలకొంది. కౌంటింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తమ విధులకు ఆటంకం కలిగించారని ఏఆర్ఓ వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

### చెల్లని ఓట్లతో అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్

**మూడు రౌండ్లలోనే 23 వేలకు పైగా చెల్లని ఓట్లు**
**బ్యాలెట్ పేపర్లపై చిత్ర విచిత్ర రాతలు**

ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపులో భారీగా చెల్లని ఓట్లు బయటపడుతుండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొనగా.. మరోవైపు ఉన్నతంగా ఉండాల్సిన పట్టభద్రులు బ్యాలెట్ పేపర్లపై రాసిన చిత్ర విచిత్ర రాతలు విస్తుపోయేలా ఉన్నాయి. మూడు రౌండ్లలోనే చెల్లని ఓట్లు 23వేలకు పైగా నమోదయ్యాయి. ఇక బ్యాలెట్ పేపర్‌పై జై మల్లన్న, జై రాకేష్ రెడ్డి అంటూ కొందరు రాయగా, అభ్యర్థిని ప్రశంసిస్తూ కొందరు, ఆప్షన్ అంకె వేయకుండా కొందరు.. ఐ లవ్ యూ అంటూ మరికొందరు రాశారు. మరికొంత మంది పట్టభద్రులు ఫోన్ పే నెంబర్ వేశారు. మరికొందరు ఖాళీ బ్యాలెట్ పేపర్ కూడా వేశారు. ఇలాంటివన్నీ చెల్లని ఓట్లుగా పోతుండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. మొత్తంగా ఈ ఎన్నికల్లో పట్టభద్రుల అతి, అవగాహన లోపం.. బాధ్యతారాహిత్యం బయటపడింది.

# సింగరేణిలో స్ట్రక్చర్ సమావేశాలు జరిగేనా..?

- జాడ లేని గుర్తింపు పత్రం....
- పరిష్కారానికి నోచుకోని కార్మిక సమస్యలు
- అధికారిక కార్యక్రమాలకు హాజరవుతూ....
- సమస్యలపై మాత్రం గుర్తింపు పత్రం రాలేదని సాకు







టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలతో గని స్థాయి నుండి కార్పొరేట్ స్థాయి వరకు యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహిస్తుండగా, కార్మిక సమస్యలను గని స్థాయి నుండి కార్పొరేట్ స్థాయి వరకు పరిష్కరించేందుకు ఈ స్ట్రక్చర్ సమావేశాలు దోహదపడేవి. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) గుర్తింపు సంఘంగా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రాతినిధ్యంగా సంఘంగా ఉన్న కాలంలో స్ట్రక్చర్ సమావేశాలను పూర్తిస్థాయిలో నిర్వహించలేకపోయారు. కానీ డిసెంబర్ 27, 2023న నిర్వహించిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గుర్తింపు సంఘంగా, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) ప్రాతినిధ్య సంఘాలుగా గెలిచి, ఇప్పటికీ ఐదు నెలలు గడిచిన గుర్తింపు పత్రం రాలేదని సాకుతో స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించకపోవడంతో కార్మిక సమస్యలు పెండింగ్ లో పడిపోతున్నాయి. టిబిజికెఎస్ కాలపరిమితి పూర్తి అయ్యిందని కోర్టుకు వెళ్లి, పోరాటం చేసి, ఎన్నికలు పెట్టించిన ఏఐటియుసి, గుర్తింపు సంఘంగా గెలిచిన, గుర్తింపు పత్రం కొరకు మాత్రం పోరాటాలు చేస్తామని పత్రికా ప్రకటనలు ఇవ్వడమే తప్ప ఆ దిశగా పోరాటాలు ఎందుకు చేయడం లేదని పరువులు కార్మికులు గుసగుసలాడుకుంటున్నారు. కానీ ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ నేతలు యాజమాన్యం, ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమాలకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా హాజరవుతూ, అదేవిధంగా అనాధికారికంగా సేఫ్టీ సమావేశాలకు సైతం హాజరవుతూ, సమావేశాలలో చర్చించి, పరిష్కరించాల్సిన సమస్యలపై ప్రశ్నిస్తే మాత్రం గుర్తింపు పత్రం రాలేదని సాకును చూపడం ఏమిటో తెలియడం లేదని కార్మిక వర్గం నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.

### కాల పరిమితి పెంపునకేన కొట్లాట

తక్కువ కాలం గుర్తింపు కాలపరిమితి ఉంటేనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మొదటి నుండి చెబుతున్నట్లుగానే, కేంద్ర కార్మిక శాఖ ఇటీవల జరిగిన సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో రెండేళ్లకే గుర్తింపు పత్రం ఇచ్చినట్లు సమాచారం. కాగా రెండేళ్ల గుర్తింపు సరిపోదని, నాలుగేళ్ల గుర్తింపు కావాలని ఏఐటీయూసీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసిందని, అందుకే గుర్తింపు పత్ర ఇవ్వడం ఆలస్యం అవుతుందని, సిఐటియుతో పాటు ఇతర ప్రతిపక్ష కార్మిక సంఘాలు విమర్శిస్తున్న ఏఐటీయూసీ నాయకులు మాత్రం ఈ విషయంపై స్పందించకపోవడం, వాటి వాదనకు బలం చేకూరుస్తుంది. తక్కువ సమయంతో ఎన్నికలు జరిగితే, గెలిచిన సంఘాలు యాజమాన్యంపై పోరాడి, కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయని కార్మికుల నమ్ముతున్నా, ఏఐటీయూసీ మాత్రం ఎందుకు నాలుగు సంవత్సరాలు గుర్తింపు కోరుతుందో ఇప్పటికీ అంత చిక్కడం లేదు. టిబిజికెఎస్ హయంలో కాలపరిమితిపై రాద్ధాంతం చేసి, తీర తాము గెలిచేసరికి అది తమకు వర్తించదు అన్నట్లుగా, ఏఐటీయూసీ ప్రవర్తిస్తూ, గుర్తింపు పత్రం ఇవ్వడం లేదని యాజమాన్యంపై నెపంనెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారని విపక్ష కార్మిక సంఘాలు బహిరంగంగానే ఆరోపిస్తున్నాయి.

### సమస్యల పరిష్కారానికి ఎదురు చూపుల్లో కార్మికులు

కోలిండియా లో ఒప్పందం అయిన అలవెన్స్ లపై ఐటీ మాఫీ తోపాటు కార్మికుల సుదీర్ఘ స్వప్నమైన సొంతింటి కల, డిపెండెంట్ ల వయస్సు పెంపు, మారుపేర్లు తదితర సమస్యలు పరిష్కరిస్తామని ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో హామీలు ఇచ్చిన, నేటికి స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించక పోవడంతో ఆ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. దీంతో తదితర సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు కార్మికులకు ఎదురుచూపులు తప్పడం లేదు.ప్రభుత్వ భాగస్వామ్యానికి అనుబంధ పార్టీలుగా అయినా కాంగ్రెస్ సిపిఐ కి అనుబంధంగా కొనసాగుతున్న ఏఐటియుసి, ఐఎన్టీయూసీలు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా గెలిచి, ఐదు నెలలు అయినా ఇప్పటివరకు వీటిపై వినతిపత్రాలు ఇచ్చుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారే తప్ప, గుర్తింపు పత్రం తీసుకొని, యాజమాన్యంపై పోరాడుతూ, చర్చించి, సమస్యను పరిష్కరిస్తామని మాత్రం చెప్పడం లేదు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా ఉన్న ఏఐటియుసి, ఐఎన్టీయూసీ లు రెండు ప్రభుత్వానికి అనుబంధంగా కొనసాగుతున్న కాంగ్రెస్, సిపిఐ లకు అనుబంధ యూనియన్లుగా ఉన్నా, ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి సత్వరం పరిష్కరామయ్యే సమస్యలపై సైతం ఆదేశాలు జారీ చేయకపోవడం పట్ల కార్మికుల సైతం పెదవి విరుస్తున్నారు.

### నివురుగప్పిన నిప్పులా కార్మికులు

రాజకీయ జోక్యం లేకుండా పోరాటాల సంఘంతో సమస్యలు పరిష్కారం అవుతాయని ఏఐటియుసి ని విశ్వాసించి సింగరేణి ఎన్నికల్లో గెలిపించుకోగా, వారు సైతం యాజమాన్యానికి అనుకూలంగానే వ్యవహరించడంతో గెలిచిన సంఘాల వైఖరిపై కార్మికులు పదవి విరుస్తున్నారు. ఇప్పటికీ ఎన్నికల్లో గెలిచి ఐదు నెలలు గడుస్తున్న గుర్తింపు పత్రంపై, కార్మిక సమస్యలపై యాజమాన్యాన్ని ప్రశ్నించకుండా, తమ పైరవీలతో కాలం వెళ్లదీస్తున్నారని, ఓడిన సంఘాల వలె వినతి పత్రాలు ఇచ్చుకుంటూ, కార్మికులను మభ్యపెట్టె ప్రయత్నం చేస్తున్నారని ప్రతిపక్ష యూనియన్లు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా యాజమాన్యంతో కార్మిక సమస్యలపై చర్చించి, సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనే గుసగుసలు కార్మిక వర్గం నుండి వినిపిస్తున్నాయి.

## సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు తప్పవు

**ఎస్.వెంకటస్వామి,మందమర్రి బ్రాంచ్ అధ్యక్షుడు**
**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)**



సింగరేణిలో గెలిచిన సంఘాలు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల హోదాలో యాజమాన్యం నిర్వహించే అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నందున, వాటికి గెలిచినప్పటి నుండే రెండు సంవత్సరాలకు గుర్తింపును కొనసాగించాలి. అదేవిధంగా కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించకుంటే త్వరలో ఆందోళనలు తప్పవు. ఈ విషయంపై ఏఐటియుసి సింగరేణి యాజమాన్యంతో చర్చించి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066